# సొంతూళ్లకు జనం..నిర్మానుష్యంగా రోడ్లు






**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త**

భోగి మంటలు..పిండి వంటలు.. గుడి గంటలు..యువ జంటలు. గ్రామసీమల్లో సంక్రాంతి సంబరమే వేరు. ఆ సరదాలను తనివితీరా ఆస్వాధించేందుకు సిటీజనులు పల్లెబాట పట్టారు. సొంతూళ్లకు వెళ్లిపోవడంతో పలు ప్రాంతాల్లోని నగర రహదారులు బుధవారం నిర్మానుష్యంగా కనిపించాయి. దీంతో నగరంలోని రోడ్లన్నీ ఖాళీగా కనిపిస్తున్నాయి. నిత్యం ట్రాఫిక్ రద్దీతో ఉండే రోడ్లన్నీ ఒక్కసారిగా నిర్మానుష్యంగా మారిపోయాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా గత మూడు రోజులుగా భారీ సంఖ్యలో ప్రజలు తమ సొంతూళ్లకు వెళుతున్నారు.నగరంలోని మియాపూర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి,, కుత్బుల్లాపూర్, కేపీహెచ్‌బి, హైటెక్‌సిటీ, మాదాపూర్, ఐటీ కారిడార్, ఎల్బీనగర్, మణికొండ, పంజాగుట్ట, బంజారాహిల్స్, బేగంపేట తదితర ప్రాంతాల్లో రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. గత మూడు రోజుల్లో ఆర్టీసి బస్సుల్లో దాదాపు లక్షలాది మంది సొంతూళ్లకు వెళ్లారు. ప్రైవేటు బస్సుల్లో ప్రత్యేక రైళ్లలోనూ సొంతూళ్లకు వెళ్లారు. నిత్యం బిజీగా కనిపించే హైటెక్‌సిటీ, ఐటీ కారిడార్, ఐకియా వంటి ప్రాంతాల్లో రోడ్లన్నీ బోసిపోయాయి.

హైదరాబాద్ వార్త





చిన్నారులకు భోగిపళ్ల ఉత్సవం



ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు

# పట్నం వాసి చెంతకు పల్లె సంక్రాంతి

## -శిల్పారామంలో తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా పండుగ సంబరాలు...

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త**

నగరంలో భోగి పండుగ బుధవారం ఘనంగా జరిగింది. వేకువజామున వీధుల్లో చిన్నాపెద్దలు కలిసి భోగి మంటలువేశారు. భోగి మంటలతో నగరం ఎర్రని కాంతుల వెలుగుల్లో తలుకులీనమైంది. ఇండ్ల ముందు మహిళలు విభిన్న రంగుల్లో ముగ్గులు తీర్చిదిద్దారు. భోగిని పురస్కరించుకొని చిన్న పిల్లలకు భోగి పండ్లు పోశారు.అటు మాదాపూర్‌లోని శిల్పారామంలో సంక్రాంతి వేడుకలు సంబురంగా కొనసాగాయి.పల్లె వాతావరణాన్ని తలపించే దృశ్యాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. డూడూ బసవన్నలు..హరిదాసుల కీర్తనలు,.తీర్చిదిద్దిన గొబ్బెమ్మలు కనువిందు చేశాయి.



గంగిరెద్దుల విన్యాసాలు

# ఆకాశంలో రంగుల హరివిల్లు

## -పరేడ్ గ్రౌండ్‌లో కన్నుల పండువగా అంతర్జాతీయ పతంగుల పండుగ







పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ లో పాల్గొన్న ప్రజలు



పరేడ్ గ్రౌండ్‌లో గాలి పటాలను ఎగర వేస్తున్న విదేశీ పర్యాటకులు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త**

సికింద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ కొనసాగుతోంది.రంగురంగుల పతంగులతో భాగ్యనగర ఆకాశం ఒక అద్భుతమైన కాన్వాస్‌లా మారిపోయింది. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలో ప్రపంచం నలుమూలల నుంచి కైట్ ఫ్లయర్స్ తరలివచ్చారు. రష్యా, పోర్చుగల్, సింగపూర్, శ్రీలంక, థాయిలాండ్, ఉక్రెయిన్, వియత్నాం, జపాన్, ఇటలీ, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా వంటి 19 దేశాల నుండి 40 మంది నిపుణులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అలాగే దేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ స్థాయి కైట్ ప్లేయర్స్ పాల్గొని వైవిధ్యమైన పతంగులను ఎగురవేస్తున్నారు. భూమి నుండి ఆకాశానికి రంగురంగుల సందేశాలు పంపుతున్నారా అన్నట్టుగా గ్రౌండ్ అంతా పతంగులతో నిండిపోయింది. డాల్ఫిన్లు, కార్టూన్ క్యారెక్టర్లు, డ్రాగన్లు, భారీ ఆకారాల్లో ఉన్న గాలిపటాలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ కైట్ ఫెస్టివల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఇక్కడి ప్రజల ఉత్సాహం, ఆతిథ్యం అద్భుతం అని అంతర్జాతీయ ఫ్లయర్స్ తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ ఏడాది మరికొన్ని పతంగులతో పాటు ప్రత్యేక ఆకర్షణలు కూడా తోడయ్యాయి. అక్కడ వివిధ రాష్ట్రాల సంప్రదాయ మిఠాయిల స్టాల్స్ ఆహార ప్రియులను ఆకట్టుకుంటున్నాయి.

అలాగే ఈ నెల16 నుంచి 18 వరకు పరేడ్ గ్రౌండ్లో హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్, అలాగే గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్ కూడా జరగనున్నాయి

# సందర్శకులతో కిటకిటలాడిన నుమాయిష్

## -సందర్శించిన నగర సిపి సజ్జనార్




**గోషామహల్,జనవరి 14ప్రభాతవార్త:** విద్యుత్ కాంతుల వెలుగు జిలుగులు... కళ్లు చెదిరే ఇంటీరియల్ డెకరేషన్ ...భారీ పరిశ్రమలు మొదలుకుని కుటీర పరిశ్రమల్లో తయారైన ఉత్పత్తులు ప్రదర్శ ప్రత్యేక ఆకర్షణగా నిలిచే హస్తకళా రూపాలు అలరించే చుక్‌బుక్ రైల్ గాలిలో తెలిపోయే అను బూతిని కలిగించే రంగుల రాట్నం నోరూరించే తినుబండారాలు తదితర అన్ని హంగులతో ఏర్పాటైన నుమాయిష్ సందర్శకులను 85 పారిశ్రామిక ప్రదర్శన విశేషంగా అలరిస్తోంది.నగర ఖ్యాతిని విదేశాలకు సైతం ఎగ్జిబిషన్‌ను అలరిస్తోంది.ఇప్పటికే సుమారుగా 2లక్షల పైగా సందర్శకులు సందర్శించారు.15వందలకుపైగా స్టాళ్ల పర్యవేక్షణను ఎగ్జిబిషన్ ప్రతినిధులు,పోలీసు విభాగం అధికారులు పర్యవేక్షిస్తూ అన్ని జాగ్రత్తలు పాటిస్తున్నారు. ప్రపంచమే ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిన నేటి తరుణంలో నగరంలో ఏర్పాటైన నుమాయిష్‌కు ప్రతియేటా ఆదరణ పెరుగుతుంది.చిన్నా,పెద్దా అనే తారతమ్యం,వయో బేధం లేకుండా అందరూ కలిసి కుటుంబ సమేతంగా సందర్శించే ప్రాంతం ఎగ్జిబిషన్"నుమాయిష్"కు పేరొందిందే. ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,ప్రభుత్వ రంగ సంస్థల స్టాళ్లు కూడా వినియోగదారులను ఆదరణను చూరగొంటున్నాయి. సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో రద్దీ మరింత పెరిగింది.నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో సందర్శకులు తరలిరావడం కనిపించింది.సిసి కెమెరాల ద్వారా అను నిత్యం బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.అటు నాంపల్లి చౌరస్తా నుంచి ఎంజె మార్కెట్ వరకు,అలాస్కాచౌరస్తా వరకు విపరీతమైన ట్రాఫిక్ జాం ఏర్పడింది.అలాస్కా చౌరస్తా వద్దనే ఆటోరిక్షాలను,కార్లన నిలిపి వేసి నడుచు కుంటూ వెళ్లాలని ఆదేశించడం కనిపించింది. ఈకార్య క్రమంలో నగరంలోని వివిధ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లు నుంచి వచ్చిన ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ విధులను నిర్వహించారు.లాఅండర్ పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు.

# భర్త చేసిన అప్పులు తీర్చేందుకు భార్య చైన్ స్నాచింగ్

## - అరగంటలోనే పోలీసులకు చిక్కిన వైనం

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** కట్టుకున్నోడి కోసం ఓ మహిళ దొంగగా మారింది. భర్త చేసిన అప్పులు తీర్చేందుకు చైన్ స్నాచింగ్‌కు పాల్పడింది. కానీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసిన ఆ మహిళకు.. దొంగతనాలు చేతగాకపోవడంతో అరగంటలోనే దొరికిపోయింది. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్ జిల్లాకు చెందిన రాజేశ్ అనే వ్యక్తి వరంగల్‌కు చెందిన అనితారెడ్డిని రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. గతంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసిన అనితా రెడ్డి.. ప్రస్తుతం ఇంట్లోనే ఖాళీగా ఉంటుంది. అయితే తనను చూసుకోవడానికి భర్త రూ.5 లక్షల వరకు అప్పు చేసి.. తరచూ బాధపడుతుండటంతో అనితా రెడ్డి తట్టుకోలేకపోయింది. తన కోసం చేసిన అప్పును తానే ఎలాగైనా తీర్చాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే సులువుగా, తొందరగా మనీ సంపాదించాలని.. దొంగతనాలు చేసేందుకు సిద్ధపడింది.ఈ క్రమంలో మియాపూర్ ప్రాంతానికి చెందిన నల్ల కమల అనే మహిళ మెడలో నుంచి చైన్ కాజేసేందుకు యత్నించింది. లిఫ్ట్‌లో వెళ్తున్న కమల చైన్ స్నాచింగ్ చేసేందుకు యత్నించగా.. బాధితురాలు గట్టిగా కేకలు వేసింది. దీంతో భయపడిపోయిన అనితా రెడ్డి చేతికి అందిన అర తులం నల్లపూసల గొలుసుతో అక్కడి నుంచి పారిపోయింది. అయితే బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సనత్ నగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లిఫ్ట్ సమీపంలోని సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా అరగంటలోనే నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు.

# రాణిగంజ్‌లో అగ్నిప్రమాదం

**బేగంపేట జనవరి 14,ప్రభాతవార్త**



అగ్నిప్రమాదానికి గురైన భవనంలో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది.

సికింద్రాబాద్ రాణిగంజ్ లో అగ్ని ప్రమాద నివారణ పరికరాల గోదాములో బుధవారం తెల్లవారుఝామున అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఆస్తినష్టం జరిగింది.ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు,అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.తెల్లవారుఝామున ఒక్కసారిగా వచ్చిన మంటలు మొదటి అంతస్తులో అంటుకుని రెండవ ఫ్లోర్‌కు పాకాయి.ఈ ప్రమాదంలో గోదాములో పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన అగ్ని నివారణ పరికరాలు ,పరిశ్రమల విడిభాగాలకు సంబంధించిన గోదాముకు అంటు కోవడంతో ఆస్తి నష్టం సంభవించింది.అయితే స్థానికులు ఇచ్చిన సమా చారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక అధికారి ప్రభాకర్ సకాలంలో ఘటనా స్థలానికి చేరుకుని ఫైరింజన్లను రంగంలోకి దింపి మంటలు ఆర్పివేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నామన్నారు.స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలు అర్పివేసామన్నారు.రెండు అంతస్తులలో ఉన్న అగ్ని నివారించే పరికరాలు,చేతి తొడుగులు,నీటి యంత్రాలు,ఇతర సామాగ్రి దగ్ధం అయ్యాయి.తెల్లవారుఝామున పెద్ద ఎత్తున మంటలు ఎగసి పడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.సంఘటనా స్థలాన్ని రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.

# ఆర్‌బీఐ క్వార్టర్ల ముందు ఫుట్‌ఫాత్‌లు అక్రమణ

- డబ్బాలు తొలగించండి అంటూ బేగంపేట కమ్యూనిటీ పోలీసు గ్రూపులో పోస్టులు
- -దశాబ్దాలుగా ఇదే దుస్థితి.
- -డబ్బాలు ఏర్పాటు చేసి కిరాయిలు వసూలు చేస్తున్న ముఠా
- -బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్‌లో రాకపోకలకు అంతరాయంగా మారిన ఫుట్‌ఫాత్ కబ్జాలు



ఏఎమ్‌డి,ఆర్బీఐ నివాసాల ముందు ఫుట్‌పాత్‌లు ఆక్రమించిన దృశ్యం.

**బేగంపేట జనవరి 14 ప్రభాతవార్త**

నగరంలో పాదచారులు కోసం నిర్మించిన ఫుట్‌ఫాత్‌లు కబ్జాలకు గురయ్యాయి.ఈ విషయాన్ని స్థానికులు,పాదచారులు సంబంధిత శాఖ అధికారులు దృష్టికి తీసికెళ్లినప్పటికీ వారు పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి.ప్రతి ఏటా ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ఫుట్‌ఫాత్‌లను ఆధునీరిస్తున్నా,అవి కబ్జాలకు గురికావడంతో ప్రభుత్వ ధనం నిరూపయోగంగా మారుతుంది. బస్సుల కోసం వేచి యుండేందుకు నిర్మించిన బస్‌షెల్టర్లు సైతం ఆక్రమణలకు గురయ్యాయంటే నగరంలో కబ్జా రాయుళ్ల పరిస్థితి ఎలా ఉందన్నది స్పష్టమవుతుంది.నగరంలోని ముఖ్య ప్రాంతాల్లో ఫుట్‌ఫాత్‌లు కబ్జాలకు గురికావడంతో పాదచారులు ప్రధాన రోడ్లపై నడుస్తూ వాహనాల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. పార్కులు, బస్‌షెల్టర్లు,ప్రధాన రోడ్ల వెంట ఉన్న ఫుట్‌ఫాత్‌లు నగరం మొత్తం కబ్జాలకు గురయ్యాయి. ముఖ్యంగా బేగంపేట డివిజన్ పరిధిలోని శ్యాంలాల్ బిల్డింగ్ ఏఎమ్‌డీ,ఆర్బీఐ నివాసాల ముందు ఫుట్‌ఫాత్‌లపై డబ్బాలు తొలగించండి,ఈ మార్గంలో ట్రాఫిక్ జాం ను నివారించండి అంటూ బేగంపేట కమ్యూనిటీ పోలీసు గ్రూపులో పోస్టులు వెల్లువెత్తున్నాయి.దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో ఇదే దుస్థితి నెలకొని ఉంది.కొందరు ఫుట్‌ఫాత్‌లను ఆక్రమించి డబ్బాలు ఏర్పాటు చేసి అడ్వాన్స్ వసూలు చేయడంతో పాటు ప్రతి నెల కిరాయిలు వసూలు చేస్తున్నారు.దర్జాగా ఫుట్‌ఫాత్ కబ్జా చేసినా సంబంధిత జీహెచ్ఎంసీ,ట్రాఫిక్,లాఅండ్ ఆర్డర్ పోలీసులు పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి.బేగంపేట నుంచి ఫతేనగర్,బాలానగర్, కూకట్‌పల్లి, బోయిన్‌పల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే మార్గం కావడంతో నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో అత్యంత రద్దీగా ఉంటుంది. కొందరు ఫుట్‌ఫాత్‌పై డబ్బా ఏర్పాటు చేసి వాటిని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి సైతం కిరాయికి ఇస్తున్నారంటే డబ్బాల కబ్జా రాయుళ్ల దందా ఏ స్థాయిలోజరుగుతుందో స్పష్టమవుతుంది.శ్యాంలాల్ బిల్డింగ్ ఆర్బీఐ నివాసాలతో పాటు తాతాచారి కాలనీ పార్కు కు చుట్టూ ఉన్న ఫుట్‌ఫాత్‌ను కూడా కబ్జా చేసి కిరాయికి ఇస్తున్నారు.ఇటీవల ఇక్కడ ఓ డబ్బాలో అగ్ని ప్రమాదం సంభవించింది.శ్యాంలాల్ బిల్డింగ్ మెజిస్టిక్ మ్యాన్షన్ వద్ద,ఎయిర్ పోర్ట్ నివాస సముదాయాల వద్ద,అల్లాఉద్దీన్ బిల్డింగ్,షాపర్స్ స్టాప్ పక్కన,నల్లీశిల్క్స్,రంగమణి ఆసుపత్రి పక్కన,ఫుట్‌ఫాత్‌లు మొత్తం కబ్జా చేసిన కబ్జా రాయుళ్లు నెల నెల వేలల్లో కిరాయిలు వసూళ్లు చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగి ఒకరు దోస్తులతో కల్సి మద్యం సేవించేందుకు డబ్బా ఏర్పాటు చేసుకోవడం మరింత చర్చనీయాంశంగా మారింది. బండ్లు రోడ్లపైనే పార్కింగ్ చేస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారింది.ఇదే విషయాన్ని ఇటీవల కొందరు కమ్యూనిటీ పోలీసు బేగంపేట గ్రూపులో ఫోటోలతో సహ పోస్ట్ చేసారు.వైన్‌షాప్‌లతో మహిళలు,చిన్నారులు, విధ్యార్థులు బస్తీలోకి రాలేని పరిస్థితి నెలకొందంటూ నిత్యం ఫిర్యాదులు చేస్తున్నా సంబంధితశాఖ అధికారులు మిన్నకుండిపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఫుట్‌ఫాత్‌లు మొత్తం కబ్జాలకు గురికావడంపై పాదచారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదే బస్తీలో ఫతేనగర్ వెళ్లే మార్గంలో మహాపరినిర్వహణ (శ్మశాన వాటిక) వద్ద రోడ్డును



శ్యాంలాల్ బిల్డింగ్‌లో రోడ్డుపైన పార్కింగ్.

ఆక్రమించి వివిధ ప్రాంతాలకు చెందిన వాహనాలు నెలల పాటు అక్కడే పడి ఉంటున్నాయి.ఇదే మార్గంలో కొందరు మాంసాహార వ్యర్థాలను పడవేస్తుండటంతో పక్షులు అధిక సంఖ్యలో వస్తున్నాయి.బేగంపేట విమానాశ్రయం టేకాఫ్, ల్యాండింగ్ అవుతున్న విమానాలు, హెలికాప్టర్లు, ట్రయినింగ్ విమానాలకు ఇది పెద్ద ప్రమాదంగా మారే అవకాశం ఉంది.ఇప్పటి కైనా సంబంధిత శాఖల అధికారులు బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ఫుట్‌ఫాత్ కబ్జాలపై దృష్టి సారించి వెంటనే వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

### జిహెచ్‌ఎంసి అధికారులు సహకరిస్తే పూర్తి స్థాయిలో ఫుట్‌ఫాత్ కబ్జాలు తొలగిస్తాం

### నార్త్‌జోన్ ట్రాఫిక్ 1 ఎసిపి శంకరరాజు

బేగంపేట పరిధిలో ఫుట్‌ఫాత్ కబ్జాలపై ప్రభాత వార్త నార్త్‌జోన్ ట్రాఫిక్ 1 ఏసీపీ జి.శంకరరాజును వివరణ కోరగా తాము ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించేందుకు ట్రాఫిక్ యంత్రాంగం సిద్దంగా ఉందని,ఈ విషయంపై తాను పలు సార్లు జీహెచ్ఎంసీ అధికారుల సహకారం కోరినప్పటికీ వారి నుంచి స్పందన రాలేదని,వారి సహాకారం అందిస్తే ఫుట్‌ఫాత్ కబ్జాలను పూర్తి స్థాయిలో తొలగించేందుకు ట్రాఫిక్ అధికారులు సిద్దంగా ఉన్నట్లు ఏసీపీ శంకరరాజు వివరణ ఇచ్చారు.

# చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదా రంగనాథ స్వామి కళ్యాణం

**చిక్కడపల్లి జనవరి 14 (ప్రభాతవార్త ) :** చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలను పురస్కరిం చుకుని బుధవారం రాత్రి గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఆలయ వ్య వస్థాపక వంశీయులు జి. శ్రీనాథ్ గౌడ్, ఆల య కార్యనిర్వహణాధి కారి కె. రామాంజనేయులు పర్యవేక్షణలో అర్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణ వేడుకను నిర్వ హించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వా మివారిని దర్శించుకున్నారు. కళ్యాణం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. 15 న మకర సంక్రాంతి పర్వదినోత్సవాన్ని పురస్క రించుకుని ఉత్తరాయణ పుణ్యకాలం, 16 న కనుమ పండుగ ను పురస్కరించుకుని 11 గంటలకు గోదా అమ్మవారి కరినోము ఉత్సవం ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని స్వామివారి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా గోదా రంగనాథ స్వామి కళ్యాణం

# యువతి ఆత్మహత్య

**అల్వాల్, జనవరి 14 ప్రభాతవార్త:** తల్లి మందలించిందని డిగ్రీ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గోపాల్ నగర్‌లో నివసించే నాగార్జున్, అర్చన దంపతుల కూతురు రుతిక(19) లయోలా కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. రుతిక సెల్‌ఫోన్ అతిగా వాడుతున్న నేపథ్యంలో తల్లి అర్చన మందలించింది. మనస్తాపానికి గురైన బాధితురాలు ఇంట్లో బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి దుకాణదారు తడి,పొడి చెత్త డబ్బాలు పెట్టుకోవాలి

**- నార్సింగి సర్కిల్ డిసి కృష్ణమోహన్‌రెడ్డి**



నార్సింగి సర్కిల్ డిసి కృష్ణమోహన్‌రెడ్డి

**నార్సింగి, జనవరి 14 (ప్రభాతవార్త) :** నార్సింగి సర్కిల్ పరిధిలోని కమర్షియల్ దుకాణదారులంతా విధిగా తడి, పొడి చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని డిసి కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. బుధవారం నార్సింగి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఇళ్లలోని గృహిణులు, కమర్షియల్ షాపుల యజమానులు అందరూ తడి,పొడి చెత్తలను వేరు చేసి ఆటోలకు ఇవ్వాలని సూచించారు. షాపులలోని చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై వేస్తే చట్ట పరిధిలో కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రతలో నార్సింగి సర్కిల్‌ను గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఆదర్శంగా నిలిపేందుకు మేము తీసుకుంటున్న నిర్ణయాలలో ప్రజలంతా భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రజల సహకారం ఉంటేనే మంచి ఫలితాలు వస్తాయని డిసి కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు.

## ప్రజలందరి జీవితాల్లో మకర సంక్రాంతి సరికొత్త వెలుగులు నింపాలి

### అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్ జనవరి 14 ప్రభాతవార్త :** అంబర్‌పేట్ నియోజకవర్గ ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సంక్రాంతి పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో ఈ మకర సంక్రాంతి సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. "ప్రజలందరికీ భోగి, సంక్రాంతి , కనుమ పండుగ శుభాకాంక్షలు. పంట చేతికొచ్చిన ఆనందంలో రైతన్నలు జరుపుకునే ఈ పండుగ, మనందరి ఇళ్లలో సిరిసంపదలను నింపాలి. భోగి మంటలతో మనలోని చెడు తొలగిపోయి, కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి, అంబర్‌పేట్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందాలని, అభివృద్ధి పథంలో నియోజకవర్గం మరింత ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## కైట్ ఫెస్టివల్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్



పతంగులతో దానం నాగేందర్, అనీల్‌కుమార్‌యాదవ్, రాజ్‌ఠాకూర్ తదితరులు.

**జూబ్లీహిల్స్, జనవరి 14, ప్రభాతవార్త:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఖైరతాబాద్ డివిజన్‌లోని ప్రసాద్ ఐమాక్స్ సమీపంలో నిర్వహించిన ఈ ఫెస్టివల్‌లో నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనీల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ నేతలు మామిడి నర్సింగ్‌రావు, కాటూరి రమేష్ తదిరతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ ఇక్కడ పతంగులు ఎగురవేస్తూ అందరిని ఉత్సాహపరిచారు. పండుగను ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.


## జిల్లాల పునర్విభజన కమిషన్ చైర్మన్‌గా సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జిని నియమించాలి

**-లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు**

**చిక్కడపల్లి జనవరి 14 ప్రభాతవార్త :** పరిపాలన సౌలభ్యం, ప్రజల సౌకర్యార్థం లక్ష్యంగా జిల్లాల పునర్విభజన చేపట్టాలని అందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటును లోక్ పార్టీ స్వాగతిస్తుందని చైర్మన్ గా సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ను నియమించాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు డిమాండ్ చేశారు. ఈరోజు విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది లోపు దేశవ్యాప్తంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు మరియు పునర్విభజన జరుగనున్నందున గత ప్రభుత్వం చేసిన పొరపాట్లనే ఈ ప్రభుత్వం కొనసాగించకుండా పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన అనంతరమే చేపట్టాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా ఎలాంటి శాస్త్రీయత, హేతుబద్ధత పాటించకుండానే జిల్లాల ఏర్పాటు ఆభాసు పాలైందని ఆయన అన్నారు. జిల్లాల జనాభా, విస్తీర్ణంలను పరిగణన లోనికి తీసుకోకపోవడం వలన పాలన అస్తవ్యస్థ మైందని ఇకనైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూడాలని లేనిపక్షంలో ప్రభుత్వమే పూర్తి భాద్యత వాహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## వామపక్షాలు ఏకమైతే అధికారం అసాధ్యమేమి కాదు

**సిపిఐ నేత పల్లా వెంకటరెడ్డి స్పష్టీకరణ**



పాటల సిడిని ఆవిష్కరించిన పల్లా వెంకటరెడ్డి. చిత్రంలో ప్రతాప్‌రెడ్డి, చంద్రమోహన్‌గౌడ్ తదితరులు

**సైఫాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** కమ్యూనిస్టులంతా ఏకమైతే అధికారం చేపట్టడం అసాధ్యమేమి కాదని, ఇందుకు అందరూ కలిసి కట్టుగా ముందుకు సాగుదామని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి వామపక్షాలకు పిలుపునిచ్చారు. నాడు జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో సిపిఐ, ప్రజా సంఘాలు సముచిత పాత్రను పోషించాయని గుర్తు చేశారు. ఈ నెల 18న ఖమ్మం పట్టణంలో జరగనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ శత వసంతాల ప్రస్థానం సందర్భంగా తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ ్వర్యంలో చేస్తూ కవి గడ్డమీద చంద్రమోహన్‌గౌడ్ రచించిన 'చలో ఖమ్మం' పేరిట ఆరు గీతాలలతో కూడిన సిడిని బుధవారం హిమాయత్‌నగర్‌లో వెంకటరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలనే నినాదంతో మొక్కవోని దీక్షతో ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ అని, ఆ తరువాత దేశాభివృద్ధిలో ప్రజల ఆర్థిక స్వాలంభనం కోసం సంక్షేమ పథకాలు అమల్లో కూడా కీలక పాత్ర పోషించిందన్నారు. సిపిఐ ఉద్యమ చరిత్రతో గడ్డమీద చంద్రమోహన్‌గౌడ్ పాటలు రచించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి, ఉజ్జని రత్నాకర్, కెవిఎల్ కె.శ్రీనివాస్, గాయకులు సూర్యప్రకాష్, ఆరెల్లి రవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.



1వ వార్డు బాపూజీ నగర్‌లో భోగి మంటల్లో పాల్గొన్న జంపనప్రతాప్ తదితరులు



గాంధీనగర్ డివిజన్‌లో భోగి సంబరాలలో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్



మణికొండలో భక్తి,శ్రద్ధల మధ్య భోగి పండగను జరుపుకుంటున్న ప్రజల దృశ్యం.

# నగరంలో భోగి సంబరాలు

**కంటోన్మెంట్,జనవరి 14 (ప్రభాతవార్త):** సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం రాత్రి కంటోన్మెంట్ 1వ వార్డు బాపూజీ నగర్ నల్లపోచమ్మ ఆలయం దేవాలయం వద్ద నిర్వహించిన భోగి మంటల వేడుకల్లో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజిత్ కళ్యాణ్,రామారావు, నర్సింహ్మ, ప్రేమ్ మదిరాజ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ భవానీ కాలనీలో భోగి పండగను జరుపుకుంటున్న కాలనీ వాసులు.



ల్యాంకోహిల్స్‌లో పల్లీలు, చెరుకు, మక్కలు అగ్నికి ఆహుతి ఇస్తూ లోహరి సంబరాలు జరుపుకుంటున్న ఉత్తర భారత ప్రజల దృశ్యం

**చిక్కడపల్లి జనవరి 14 ( ప్రభాతవార్త ) :** గాంధీనగర్ డివిజన్ లోని సిద్ధంశెట్టి టవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం భోగి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా భోగి మంటల కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. మన సంస్కృతిలో, జీవనశైలిలో భోగికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముఠా నరేష్, అపార్ట్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు బసవరాజ్, ప్రధాన కార్యదర్శి జితేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రామారావు, ,మూర్తి, సుబ్బరాయుడు, శ్రీనివాస్, మనీ లక్ష్మి ,సుజాత, కవిత, పద్మ, ప్రసన్న,సిద్ధంశెట్టి సభ్యులు పాల్గొన్నారు.

## చైనీస్ మాంజా విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు



పట్టుబడ్డ చైనా మాంజా బాబిన్లతో నిందితులు

**చాంద్రాయణగుట్ట, జనవరి 14, ప్రభాతవార్త :** దొంగ చాటుగా చైనీస్ మాంజాను విక్రయిస్తున్న ఇద్దరిని దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 191 బాబిన్ల నిషేధిత గ్లాస్ కోటెడ్ నైలాన్ చైనీస్ మాంజాను స్వాధీనం చేసుకున్నారు. ఒకరు పరారీలో ఉన్నారు. అదనపు డీసీపీ అందె శ్రీనివాసరావు కథనం ప్రకారం. యాకుత్‌పురా దరాబ్‌జంగ్ లేన్ నివాసి, వ్యాపారం చేసే హుస్సేన్ ఆగా (37), ఈదీబజార్ నెహ్రూనగర్ నివాసి, జొమాటో డెలివరీ బాయ్ సయ్యద్ సాధిక్ హుస్సేన్ జాఫ్రి (35)లు ముంబాయికి చెందిన రంజాన్ నుండి రహస్యంగా చైనీస్ మాంజాను సేకరిస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలన్న దురాశతో అవసరమైన వారికి వేయి రూపాయలకు ఒక బాబిన్ చొప్పున విక్రయిస్తున్నారు. బుధవారం యాకుత్‌పురా ముర్తుజా చమన్ వద్ద చైనీస్ మాంజా విక్రయిస్తుండగా పోలీసులు పట్టుబడ్డారు. ఇరువురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 191 బాబిన్ల మాంజాను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న ముంబాయికి చెందిన రంజాన్ కోసం గాలిస్తున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఇద్దరు నిందితులు, పట్టుబడ్డ చైనీస్ మాంజాను రెయిన్‌బజార్ పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది. ఈ సందర్భంగా అదనపు డీసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2016 జనవరిలో అండర్ సెక్షన్ 5 ఆఫ్ ద ఎన్విరాన్‌మెంట్ యాక్ట్, 1986 కింద చైనీస్ మాంజాను నిషేధించారని, అందుకు విరుద్ధంగా చైనీస్ మాంజా విక్రయిస్తే ఐదు సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు అపరాధ రుసం లేదా రెండూ విధించే అవకాశం ఉందన్నారు.

## సికింద్రాబాద్ పేరును మార్చే కుట్రలను తిప్పికొట్టాలి : తలసాని శ్రీనివాస్ యాదవ్



సికింద్రాబాద్ బయావో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్, ముఠా గోపాల్ తదితరులు

**ముషీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** ఎంతో ఘనమైన చరిత్ర, విశిష్టమైన గుర్తింపు ఉన్న సికింద్రాబాద్ పేరును మార్చే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితులలో సహించబోమని, సికింద్రాబాద్ పేరును మార్చే కుట్రలను తిప్పికొట్టాలని తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం ముషీరాబాద్‌లోని మహ్మద్ ఫంక్షన్‌హాల్ నందు సికింద్రాబాద్ బచావో పేరుతో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాహాజరై ఆయన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలసి సికింద్రాబాద్ బచావో ర్యాలీ పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం తలసాని మాట్లాడుతూ సికింద్రాబాద్ పేరును మార్చి, సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బ తీసే విధానాలను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని హితవుపలికారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా చేపడుతున్న చర్యలు దుర్మార్గమైనవని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయటంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల దృష్టి మళ్లించేందుకు పేర్ల మార్పు పేరిట కొత్త డ్రామాకు తెర లేపుతోందని విమర్శించారు. ఈనెల 17వ తేదీ నిర్వహించబోయే సికింద్రాబాద్ బచావో ర్యాలీలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శాంతియుతంగా నిర్వహించనున్న ర్యాలీకి ప్రభుత్వం అనుమతి నిరాకరిస్తే న్యాయపరంగా కోర్టును ఆశ్రయించి, అనుమతి పొందుతామని స్పష్టం చేశారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాలకు ఒకే కలెక్టర్ ఉండగా, వేర్వేరు ఆర్డీవోలు మాత్రమే ఉన్నారని, పరిపాలనా సౌలభ్యం పేరుతో సికింద్రాబాద్ గుర్తింపును దెబ్బతీయటం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే సికింద్రాబాద్ పేరును మార్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడ్ల హరిబాబుయాదవ్, పవన్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, మల్ల శ్రీనివాస్‌రెడ్డి, రాకేష్‌కుమార్, శంకర్‌ముదిరాజ్, శ్రీధర్‌రెడ్డి, కొండ శ్రీధర్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జి ముచ్చుకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మారుతి ట్రూ వ్యాల్యూ షో రూమ్‌లో అగ్ని ప్రమాదం



మంటలు ఆరుపుతున్న ఫైర్ ఫైటర్స్

**అల్వాల్, జనవరి 14 ప్రభాతవార్త:** అల్వాల్‌లోని మారుతి ట్రూ వ్యాల్యూ షో రూము అగ్ని ప్రమాదానికి గురైంది. షో రూములోని కార్యాలయం అందులోని ఫర్నీచర్, కంప్యూటర్లు ఇతర ముఖ్యమైన దస్తా వేజులు అగ్నికి ఆహుతి అయ్యాయి. కరెంటు షార్ట్ షర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనా కాగా ఆస్తి నష్టానికి సంబంధించి ఇప్పటి వరకు స్పష్టమైన విలువను కంపెనీ యజమాన్యం తెలపలేదు. ఆస్తి నష్టం భారీగా ఉండక పోవచ్చని అక్కడి పరిస్థితిని బట్టి తెలుస్తోంది. ప్రమాదంలో షో రూములో పని చేసే సిబ్బంది ప్రాణాపాయం నుంచి బయట పడగా కార్లుకు ఎటువంటి నష్టం జరగలేదు. పొగలు ముందుగా పారంభమై మెల్లగా మంటలు వ్యాపించాయి. అప్పటికే అప్రమత్తమైన సిబ్బంది ప్రమాద నివారణకు వారికి తోచిన విధంగా ప్రయత్నాలు చేశారు. బుధవారం ఉదయం 11 గంటలు సమయంలో షో రూము నుంచి పొగలు రావడం చూసిన సిబ్బంది, స్థానికులు పోలీసులకు, అగ్నిమాపదక దళానికి సమాచారం అందించారు. రెండు ఫైర్ ఇంజన్లు అర గంట పాటు శ్రమించి మంటలను ఆదుపులోకి తీసుకుని వచ్చాయి. మంటలు షో రూమ్‌లో నిలిపి ఉంచిన కార్లు వరకు వెళ్ళకుండా నియంత్రించగలిగారు. దట్టమైన పొగ సమీపంలో అలుము కోవడంతో స్థానికులు, వ్యాపారస్తులు భయాందోళనలకు గురయ్యారు. రోడ్డుపై వెళుతున్న వాహనదారులు సమీపంలో నివాసం ఉంటున్న వారు పొగకు ఇబ్బంది పడ్డారు. ఇదిలా ఉండగా ఈ షో రూము పక్కనే మారుతికి చెందిన భారీ సర్వీస్ స్టేషన్ ఉంది. మంటలు దానికి పాకి ఉంటే ప్రమాదం తీవ్రంగా ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. అల్వాల్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ ట్రాఫిక్ విభాగానికి చెందిన సిబ్బంది ఘటనా స్థలం వద్ద పరిస్థితిని సమీక్షించడం జరిగింది.

## సిఎం అనుచితమైన వ్యాఖ్యలకు ఆర్టీసి క్రాస్ రోడ్స్‌లో నిరసన

**చిక్కడపల్లి జనవరి 14 ( ప్రభాతవార్త ) :** సీఎం రేవంత్ రెడ్డి రవాణా రంగంపై అనుచితమైన వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ తెలంగాణ రోడ్డు ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్ డబ్ల్యుఎఫ్ సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఆర్ డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి రోడ్డుపై నడుస్తున్న ఆటో, కారు, లారీ ఇతర వాహనాల పైన గత ప్రభుత్వం అడ్డగోలుగా దొడ్డిదారిన ఫోటోలు తీసి దారిదోపిడీ చేసిందని అని ప్రగల్భాలు పలికిన వ్యక్తి నేడు ముఖ్యమంత్రి అయిన తర్వాత రవాణారంగ కార్మికులు మరియు ప్రజలు ఇబ్బందులకు గురయ్యే పద్ధతిలో వెహికల్స్ సిగ్నల్ జంప్ చేసినా లేదా చాలానా వేసినా డైరెక్టుగా యజమానికి తెలియకుండానే తన వ్యక్తిగత ఖాతా నుండి డబ్బులు కట్ అయ్యే పద్ధతి చేయండని మాట్లాడడం సరైనది కాదని, ఎలాంటి పర్యవేక్షణ, నిజ నిర్ధారణ లేకుండా నేరుగా వాహనదారు తప్పు చేసినట్టు ఏకపక్ష నిర్ధారణకు వచ్చి డబ్బులు లాక్కోవడం మంచి సంప్రదాయం కాదన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడాలంటే ముందుగా రోడ్ల నిర్మాణం చేయాలి. కానీ ప్రమాదాలు అరికట్టడానికి కేవలం ఫైన్లు వేయడం, డ్రైవర్లను శిక్షించడమే మార్గంగా చెప్పడం అశాస్త్రీయం. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తిసుకోవాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో ముఖ్య మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు టి.మహేం దర్, ట్రాన్స్ పోర్ట్ ఫెడరేషన్ నాయకులు ఉమేష్, మాజి ద్, ఇబ్రహీం,అనిల్,సతిష్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను విడుదల చేయాలి

**సిఎం రేవంత్‌రెడ్డి, సిట్ పర్యవేక్షణాధికారి సజ్జనార్‌ని కోరిన సోమయ్య**

**సైఫాబాద్, జనవరి 14 ప్రభాతవార్త:** ఎన్టీవీ మీడియాలో ఒక మహిళా ఐఎఎస్ అధికారిపై ప్రసారమైన కథనంపై ఏలాంటి విచారణ జరపకుండా, ముందస్తు నోటీస్ ఇవ్వకుండా సిట్ పోలీసులు ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఎన్టీవీలో వచ్చిన కథనానికి జర్నలిస్టులు దొంతు రమేష్, పరిపూర్ణచారి, సుధీర్‌లను బాధ్యులుగా చేస్తూ సిట్ పోలీసులు అరెస్టు ముందస్తు నోటిసులు ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేయడం దారుణమని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పేర్కొన్నారు. మీడియాలో వచ్చే కథనాలకు ఆ సంస్థ ఎడిటర్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లతోపాటు సంస్థ యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని, కాని ఆ సంస్థలో పనిచేసే జర్నలిస్టులను, ఇతర ఉద్యోగులను బాధ్యులుగా చేయడం ఏమిటని ? ఆయన పోలీసులను ప్రశ్నించారు. తమది ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలోని తన అధికారులు అనుసరిస్తున్న విధానాలపై నిష్పాక్షపాతంగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. మూడు దశాబ్ధాలుగా జర్నలిజంలో పనిచేస్తున్న ఈ ముగ్గురు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం వెనుకు కుట్ర దాగి ఉన్నట్టు కనిపిస్తుననదని, సమాజ శ్రేయస్సు కోసం నిరం తరం పాటుపడే సదరు జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో ముం దుండి పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. తక్షణమే ఆ ముగ్గు రు జర్నలిస్టులను విడుదల చేయాలని సిఎంకు, సిట్ పర్యవేక్షణా ధికారి సజ్జనార్‌ను ఆయన కోరారు

## చైనా మాంజా స్వాధీనం




**అత్తాపూర్ జనవరి14,ప్రభాతవార్త :** చైనా మాంజా విక్రయిస్తున్న ఓ దుకాణంపై దాడులు చేసి పట్టుకున్న ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ ముత్తు యాదవ్ వివరాల ప్రకారం.... బండ్ల గూడా జాగీర్ కాళీ మందిర్‌లోని ఓ దుకాణంలో చందు లాల్ అనే వ్యక్తి మాంజా విక్రస్తున్నాడని పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి చైన్ మాంజా 5,నైలాన్ మాంజా 25 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పక్షులతో పాటు మనుషులకు చైనా మంజాతో ప్రమాదం పొంచి ఉందని కావున చైనా మంజాను ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అమ్మిన వాడిన 100 కు డయాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

# పతంగులు ఎగురవేస్తున్నారా? జర భద్రం!

**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ,**



**హైదరాబాద్ జనవరి 14 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సందర్భంగా వరుస సెలవులు ఉండటంతో పిల్లలు-పెద్దలు అన్న తేడా లేకుండా ఆనందోత్సవాల మధ్య పతంగులు ఎగురవేస్తుంటారు. అయితే పతంగులు ఎగురవేసే ముందు భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం సూపరింటెండింగ్ ఇంజనీర్లు, చీఫ్ ఇంజనీర్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో పండుగ రోజుల్లో సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెగిపడిన పతంగులు, మంజాల ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆరు నుండి 18 అడుగుల వరకు పొడిగించగల అత్యాధునిక రంపం మెషిన్‌లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రత్యేక ఇన్సులేషన్‌తో అమర్చిన ఈ రంపం మెషిన్‌ల ద్వారా విద్యుత్ సరఫరా నిలిపివేయకుండానే విద్యుత్ లైన్లపై పడిన పతంగుల అవశేషాలను సురక్షితంగా తొలగించవచ్చని పేర్కొన్నారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉన్న బహిరంగ ప్రదేశాలు, మైదానాల్లో మాత్రమే పతంగులు ఎగురవేయాలి, విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల సమీపంలో పతంగులు ఎగురవేయడం అత్యంత ప్రమాదకరం. పతంగులు లేదా మాంజాలు లైన్లపై పడితే విద్యుత్ అంతరాయం మరియు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.కాటన్, నైలాన్ లేదా లినెన్‌తో తయారైన మాంజాలు మాత్రమే ఉపయోగించాలి. మెటాలిక్ మాంజాలు వినియోగించకూడదు. అవి విద్యుత్ వాహకాలు కావడం వల్ల విద్యుత్ షాక్ ప్రమాదం ఉంటుంది. . పొడి వాతావరణంలోనే పతంగులు ఎగురవేయాలి. తడి వాతావరణంలో విద్యుత్ ప్రమాదాల అవకాశం ఎక్కువగా ఉంటుంది. పతంగులు లేదా మాంజాలు విద్యుత్ లైన్లపై లేదా ఇతర విద్యుత్ పరికరాలపై పడితే వాటిని వదిలేయాలి. లాగడానికి ప్రయత్నిస్తే తీగలు ఒకదానికొకటి తాకి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. బాల్కనీలు లేదా గోడలపై నుంచి పతంగులు ఎగురవేయ రాదు. ఇది తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తుంది.. పతంగులు ఎగురవే స్తున్న సమయంలో పిల్లలపై ప్రత్యేకం గా దృష్టి పెట్టాలి. తెగిన లేదా కింద పడిన విద్యుత్ తీగలను పిల్లలు తాక కుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి అత్యవసర లేదా ప్రమాదకర పరిస్థితు లు ఎదురైతే సమీప విద్యుత్ కార్యాల యా నికి గాని లేదా 1912 నంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.


## నేత్రపర్వంగా గోదాదేవి కళ్యాణం



కళ్యాణంలో గోదాదేవి అలంకారం

**జూబ్లీహిల్స్, జనవరి 14, ప్రభాతవార్త:** శ్రీనగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా గోదా రంగనాయక స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గోదాదేవిని పూలతో అత్యంత అద్భుతంగా అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ఉత్సవంలో పాల్గొన్నారు. వేడుకలో ఆలయ చైర్మన్ సిపిరి అర్జున్‌యాదవ్, ఈఓ శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నరేంద్ర మోడీ గాలిపటాలు



సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు నరేంద్ర మోడీ గాలిపటాలు పంపిణి చేసిన దృశ్యం

**చిక్కడపల్లి జనవరి 14 ( ప్రభాతవార్త ) :** గాంధీనగర్ డివిజన్,అరుంధతి నగర్ బస్తీ లోని పిల్లలకు సంక్రాంతి పండుగ సందర్భంగా మోడీ పతంగ్ ( గాలి పటాల) పంపిణీ కార్యక్రమం బుధవారం గాంధీనగర్ డివిజన్ బిజెవైఎం అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గారు పాల్గొని పిల్లలకు పతంగ్లను పంచిపెట్టారు.అనంతరం డివిజన్ ప్రజలకు, నాయకులకు,యువకులకు,పిల్లలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీకాంత్, దామోదర్, ఎం.ఉమేష్,సత్తి రెడ్డి,ప్రకాష్ యాదవ్,ఆనంద్ రావు, డి.కుమార్,నీరజ్,రాజ్కుమార్,జి డి రాజు,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్మీడే సందర్భంగా రాజస్థాన్‌లోని జైపూర్ శక్తి ఆడిటోరియంలో జరిగిన ప్రత్యేకప్రదర్శనలో హైదరాబాద్ ఎంసిఇఎంఇకి అత్యుత్తమ సిఒఎస్ యూనిట్‌గా ప్రశంసా పత్రం లభించింది. ఈ ందర్భంగా ఆర్మీడే రోజున సిఒఎస్ జనరల్‌ఉపేంద్ర ద్వివేది ఈ అవార్డును ఎంసిఇఎంఇ కమాండెంట్ లెఫ్టినెంట్‌జనరల్ నీరజ్ వార్ష్నీకి అందచేసారు. చిత్రంలో ఆయనతోపాటు సుబేదార్‌మేజర్‌కూడా ఉన్నారు.

## సుందరయ్య పార్కులో పతంగుల పంపిణీ



బాగ్ లింగంపల్లి సుందరయ్యపార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ బాగ్ లింగంపల్లి అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ చేసిన దృశ్యం

**చిక్కడపల్లి జనవరి 14, ప్రభాతవార్త :** నగరంలో ప్రతిష్టాత్మకమైన బాగ్ లింగంపల్లి సుందరయ్యపార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ బాగ్లింగంపల్లి అధ్యక్షులు బి. వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి, భోగి పండుగ సందర్భంగా పిల్లలకు పతంగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ... భిన్న సంస్కృతలకు నిలయమైన మన దేశంలో సంక్రాంతి సంబరాలను కుల మతాలకు అతీతంగా ఉత్సాహభరితంగా జరుపుకోవాలని కోరారు. పిల్లలందరు చైనా మాంజాను ఉపయోగించకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అయిలినేని కిషన్రావు ప్రముఖ సామాజిక వేత్త రఫీ అహ్మమద్, రిటైర్డ్ పోలీస్ అధికారి శంకర్ గంగపుత్ర, రఘురాం రెడ్డి, రాజశేఖర్, సుభాష్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్ చెల్లించాలి : నండూరి కరుణకుమారి

**సైఫాబాద్, జనవరి 14 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పదవీ విరమణ చేసిన అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు తక్షణమే రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ను ప్రభుత్వం చెల్లించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. టీచర్‌కు 2 లక్షల రూపాయలు, ఆయాలకు 50 వేల రూపాయలు వడ్డీతో సహా రిటైర్‌మెంట్ బెనిఫిట్ చెల్లించేందుకు ప్రభుత్వం బడ్జెట్‌ను వెంటనే బడ్జెట్‌ను విడుదల చేయాలని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణకుమారి కోరారు. 2023, సెప్టెంబరులో చేసిన 24 రోజుల సమ్మె కాలపు వేతన బకాయిలను కూడా చెల్లించాలని, పదవీ విరమణ చేసిన టీచర్లకు, ఆయాలకు నెలకు 5 వేల రూపాయలు ఫెన్షన్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటి చెల్లించాలని, ఐసిడిఎస్‌లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, టీచర్లకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, ఇతర బిల్లులను చెల్లించాలని, 5జీ సెల్‌ఫోన్‌లు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

## గాయనీ గాయకులకు మెగా అవార్డులు ప్రదానం



గాయని గాయకులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి జనవరి 14, ప్రభాతవార్త :** త్రివేణి సంగమం కల్చరర్ అకాడమి అధినేత, ప్రముఖ గాయకుడు రాజరామన్న ఆధ్వర్యంలో కళా వేదికలో గాయనీగాయకులకు మెగా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం బుధవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని కల్చరల్ కేంద్రం ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, కళా బంధు వడ్డకొండ వెంకటరావు, సినీ సంగీత దర్శకుడు మాధవ పెద్ది సురేష్ తదితర ప్రముఖులు పాల్గొని సినీ సంగీత విభావరిలో పాల్గొన్న గాయనీ గాయకులను అభినందిస్తూ మాట్లాడారు. గాయనీ గాయకులను సభలో పాల్గొన్న అతిథులు ఘనంగా సత్కరించి, మెగా అవార్డు లను ప్రదానం చేశారు. సంస్థ అధ్యక్షుడు, గాయకుడు రాజ రామన్న తదితరులు సభలో పాల్గొన్నారు. ముందుగా జరిగిన సినీ సంగీత విభవరిలో జంట నగరాలకు చెందిన గాయనీ గాయకులు పలు తెలుగు చిత్రాలలోని పలు యుగళ, ఏకగళ గీతాలను మధురంగా గానం చేశారు.

## అండాల్ నిలయంలో ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం



శ్రీ అండాలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు, చిత్రంలో నిర్వాహకులు లక్ష్మీదేవి, రూపాదేవి తదితరులు

**మలక్ పేట, జనవరి 14, ప్రభాతవార్త:** ముసారాంబాగ్ లో ని శ్రీ అండళ్ నిలయంలో భోగి పండుగ, గోదా కళ్యాణం తదితరుల పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం తిరుప్పావై ఫల శృతి తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహకులు లక్ష్మీదేవి, రూపా దేవి లు మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలను జనవరి 14వ తేదీ వరకు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ధనుర్మాస ఉత్సాలలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీ మాన్ ధరూరి రామానుజాచార్య స్వామి వారితో ప్రవచన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంత ఎదిగినా అంత ఒదిగి ఉండాలి : అంజనీ కుమారి



అంజనీ కుమారీని సన్మానిస్తున్న నిర్వాహకులు తదితరులు

**మలక్ పేట, జనవరి 14, ప్రభాతవార్త:** ఎంత ఎదిగిన అంత ఒదిగి ఉండే స్వభావం కలిగిన వారు ఉన్నతమైన స్థానాన్ని ఏర్పరుచుకుంటారని తెలంగాణ రాష్ట్ర సిపిస్సి కోర్టు సూపరింటెండెంట్ అంజనీకుమారి పేర్కొన్నారు. పల్లవి చరణ్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాయకులు తమ గాత్రంలోని నాణ్యతను పెంచుకుంటూ ఉత్తమ గాయని, గాయకులుగా ఎదగాలని కోరారు. శ్రమ, కృషి, పట్టుదలతో ఉత్తమ గాయకులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. అదేవిధంగా భాగ్యలక్ష్మి కి ఉత్తమ బెస్ట్ సింగర్ అవార్డును అందజేశారు. పల్లవి చరణ్ అధినేత రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సరస్వతి, అనురాధ, కళ్యాణి, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి ,మురళి ,వేణుగోపాల్, లక్ష్మీ వేణుగోపాల్, కామేశ్వరి, ఆంజనేయ ప్రసాద్, సుబ్రహ్మణ్యం, మురళి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ గోదా దేవి కళ్యాణం



హరి హరి క్షేత్రంలో స్వామి వారికి శ్రీ గోదా దేవి కళ్యాణం తదితర ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్న అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు తదితరులు


**మలక్ పేట ,జనవరి 14, ప్రభాతవార్త :** మలక్ పేట పల్టన్ లోని శ్రీ హరిహర క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని ఉదయం శ్రీ గోదాదేవి కళ్యాణం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా దేవాలయం ఇఓ జోషి మార్తాండరావు, చైర్మన్ సూగురు రమేష్ లు మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ప్రతిరోజు ఉదయం 6:30 నుంచి ఆరాధన అలంకారము, ధనుర్మాస అర్చనలు, నివేదన, ఉదయం 7 గంటలకు తిరుప్పావై ప్రబంధ సేవా కాలము, మంగళ శాసనము, పాసుర విన్నపము, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు మంగళగిరి శ్రీనివాస చార్యులు, కాసుల చంద్రశేఖర శర్మ, దేవాలయం సభ్యులు శెట్టి విజయకుమార్, సరాపు శ్రీహరి, వనం సత్యేందర్, రొడ్డ రమేష్, రేణు అగర్వాల్, పారిజాతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ విహార్ కాలనీలో భోగిమంటలు



**నేరేడ్ మెట్, జనవరి 14,ప్రభతవార్త :** నేరేడుమెట్ క్రాస్ రోడ్‌లోని సైనిక్ విహార్ కాలనీలో కాలనీ అధ్యక్షులు మండల దుర్గారావు ఆధ్వర్యంలో భోగిమంటల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా భోగిమంట చుట్టూ చేరిన మహిళలు, యువత, పెద్దలు కలిసి సంప్రదాయ పాటలు పాడుతూ, పిల్లలకు ఆశీర్వాదాలు ఇస్తూ పండుగ వాతావరణాన్ని సృష్టించారు. చిన్నారులు కొత్త వస్త్రాలతో సందడి చేయగా ,పెద్దలు పండుగ ప్రాధాన్యతను వివరిస్తూ ఐక్యత,సౌహార్ధాల విలువలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మండల దుర్గారావు మాట్లాడుతూ,..సంక్రాంతి మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇలాంటి పండుగలు కాలనీలోని ప్రతి కుటుంబాన్ని ఒకే తాటిపై నిలబెట్టి, పరస్పర గౌరవం, సహకారం పెంచుతాయి. యువత మన సంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలి. కాలనీలో ఇలాంటి సామూహిక కార్యక్రమాలు మరింత పెరగాలి" అని తెలిపారు.కార్యక్రమంలో దుర్గాప్రసాద్, ఆంజనేయులు, రహమతుల్లా, నాగన్న, లెనిన్ బాబు, సూర్యలక్ష్మి, కల్పన, పార్వతి తదితరులు పాల్గొని ఏర్పాట్లకు సహకరించారు. కాలనీలో భోగిమంటలతో పాటు పరస్పర శుభాకాంక్షలతో సంక్రాంతి వేడుకలు ఆత్మీయ వాతావరణంలో ముగిశాయి.

## ప్రశాంతిహిల్స్‌లో భోగి మంటలు



ప్రశాంతిహిల్స్ కాలనీలో భోగి మంటలు వేసిన మహిళలు

**సరూర్‌నగర్, జనవరి 14 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ సర్కిల్ లోని మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్ కాలనీ ఫేజ్-4లో బుధవారం భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాలనీ మహిళలు స్థానిక పార్కు వద్ద వేకువ జామునే కాలనీలో భోగి మంటలు వేసారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, బాలికలు పాల్గొన్నారు.

# వైభవంగా గోదా-రంగనాథ కల్యాణం



**నేరేడ్ మెట్ , జనవరి14,ప్రభాతవార్త :** వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గోదా రంగనాథ స్వామి ఎదురుకోళ్ల ఉత్సవం, అనంతరం గోదా రంగనాథ స్వామి కల్యాణం వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభమైన కార్యక్రమంలో ముందుగా ఎదురుకోళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించగా, అనంతరం కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ఇంకా వివాహం కాని యువత కోసం ప్రత్యేకంగా˘వారణమాయిరర్థ కార్యక్రమం నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పండితులు గోదాదేవి శ్రీరంగనాథుడిని భర్తగా కోరుకుని, చివరకు ఆయనలో లీనమై ముక్తి పొందిన మహిమాన్విత ఘట్టాన్ని భక్తులకు వివరించారు. ధనుర్మాసంలో గోదా కల్యాణ దర్శనం కలగడం వల్ల సకల శుభఫలితాలు సిద్ధిస్తాయని తెలిపారు.పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు,జీవితకాల సభ్యులు, దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కల్యాణోత్సవం అనంతరం దేవస్థాన పాలక మండలి ఆధ్వర్యంలో అన్నప్ర సాదం పంపిణీ చేయగా, సుమారు 550 మందికి పైగా భక్తులు పాల్గొని ఆధ్యాత్మికానుభూతిని పొందారు.భక్తుల సందడితో ఆలయ ప్రాంగణం దైవిక వాతావరణంతో నిండి పోయి, ధనుర్మాస మహత్యాన్ని చాటేలా వేడుకలు ఘనంగా ముగిశాయి.

## గోదారంగనాథుల కళ్యాణం సందర్భంగా ఘనంగా పల్లకీ సేవ, ఎదుర్కోళ్లు



స్వామి వారి పల్లకీ సేవలో పాల్గొని పల్లకిని మోస్తున్న ఆలయ ఫ్యామిలీ ట్రస్టీ ఛైర్మన్ రాజా సంజయ్ సైంచర్ గోపాల్, ఆలయ ఇఓ శ్రీనివాస్‌రెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 14 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉత్తర ద్వారం గల అరుదైన దేవాలయంగా ప్రసిద్ధి చెందిన జిల్లెలగూడలోని శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం శ్రీ గోదా రంగనాథుల కళ్యాణోత్సవం సందర్భంగా పల్లకీ సేవ, ఎదుర్కోళ్ళ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో వచ్చే భోగి/సంక్రాంతి సందర్భంగా ఆలయంలో శ్రీ గోదా రంగనాథుల స్వామి వార్ల కళ్యాణాన్ని ఆలయ ప్రాంగణంలోని పురాతన మంగమ్మ తోటలో కనుల పండువగా నిర్వహిస్తుంటారు. కళ్యాణోత్సవానికి ముందు ఆలయం నుండి స్వామివార్ల ఉత్సవ మూర్తుల ఊరేగింపు కార్యక్రమం ఇఓ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నుండి ప్రారంభమైన ఊరేగింపు జిల్లెలగూడ గ్రామ బొడ్రాయి గుండా సాగింది. ఆలయ ఫ్యామిలీ మెంబర్ ట్రస్టీ ఛైర్మన్ రాజా సంజయ్ సైంచర్ గోపాల్, ఆలయ ఇఓ శ్రీనివాస్‌రెడ్డిలు స్వయంగా స్వామి వారి పల్లకీని మోసారు. ఆలయ ఆవరణలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న తర్వాత ఎదుర్కోళ్ళ కార్యక్రమం కనుల పండువగా జరిగింది. కళ్యాణం జరిగే మంగమ్మ తోటలోని కళ్యాణ మండపంలోకి స్వామి వారిని తీసుకెళ్లే క్రమంలో పూజారులు, భక్తులు, శ్రీవారి సేవకులు భక్తిశ్రద్ధలతో ఎదుర్కోళ్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్తలు పోరెడ్డి జంగారెడ్డి, చింతపట్ల జ్ఞానేశ్వర్, ఆలయ ప్రధాన పూజారి డింగరి రామాచారి, పూజారి రాఘవాచార్యులు, ఆలయ సిబ్బంది, మహిళలు, భక్తులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన చైనా మాంజా వాడొద్దు : కార్పొరేటర్



ఫేస్ మాస్క్ వేస్తున్న ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, జయప్రకాష్

**ఎల్.బి.నగర్, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రాణ సంకటంగా మారిన చైనా మాన్జాను వాడొద్దని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. చైనా మాంజా ప్రమాదాలపై గడ్డిఅన్నారం డివిజన్‌లోని పలుకాలని చౌరస్తాలలో బుధవారం వాహనదారులకు అవగాహన కల్పించడంతోపాటు ఫేస్ మాస్కులను అందజేసి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కైట్లకు చైనామాంజా ఉపయోగించడం వల్ల వాహనదారులు, ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతున్న ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చైనామాంజా కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని, ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలనే ఉద్దేశంతో తన సొంత నిధులతో ఫేస్ మాస్క్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. చైనా మాంజా వాడకాన్ని పూర్తిగా నివారించి భద్రతా నియమాలు పాటించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ప్రమాదరహిత సంక్రాంతి పండుగ జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్రకాష్, బిజెపి నాయకులు చిలుకూరి మధుసూదన్, రత్నం, సతీష్, ధనరాజ్, దినేష్, సిద్దు, రఘునందన్ జోషి, టింకు, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బియన్ రెడ్డి నగర్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు



సంక్రాంతి ముగ్గులను పరిశీలిస్తున్న అరవింద్ రెడ్డి.

**వనస్థలిపురం. జనవరి.14.ప్రభాతవార్త.** సంక్రాంతి సంబరాలలో భాగంగా మా కటికరెడ్డి కృష్ణా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్ర ప్రథమంగా కనివీని ఎరుగని రీతిలో నిర్వహించిన మెగా ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయ నగర్ కాలనీ శ్రీ శ్రీ లక్ష్మి నరసింహా స్వామి టెంపుల్ ఆర్చ్ దగ్గర ఘనంగా నిర్వహించారు. అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సతీమణి, జయ చంద్రా రెడ్డి ట్రస్ట్ చైర్ పర్సన్ దేవిరెడ్డి కమలా సుధీర్ రెడ్డి విచ్చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎంతో ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ వైభవాన్ని మరింత పెంచారు. దాదాపు 300 మంది పాల్గొన్న ఈ మెగా ముగ్గుల పోటీలో ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మొదటి విజేతకు 10,000, రెండొవ విజేతకు 5,000,మూడవ విజేతకు 3,000 మరియు మరో 25 మందికి 1000 చొప్పున నగదు పురస్కారం మా ట్రస్ట్ తరఫున అందజేశారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతీ మహిళకు కన్సలేషన్ బహుమతులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టి ఎల్ బి నగర్ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి, సీనియర్ నాయకురాలు విజయలక్ష్మి, పద్మ, వర్ధని, నాగమణి రెడ్డి, వరలక్ష్మి, శ్వేతారెడ్డి, మేరీ, వాణి, సక్కుబాయి, రూబిక మరియు బిఆర్ఎస్ పార్టి యువజన విభాగం అధ్యక్షులు మునగాల రాఘవేందర్ రావు, నాయకులు కొంగర నరేష్,శ్రీకృష్ణ దేవరాయ గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ, బి ఏన్ రెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు గుర్రం రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## గోవుల రవాణా, వధ, మాంస విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి


### బాలాపూర్ పోలీసులకు బిజెపి నాయకులు వినతి



బాలాపూర్ పిఎస్‌లో వినతి పత్రం సమర్పిస్తున్న రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జనవరి 14 ప్రభాతవార్త:** బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ గోవుల రవాణా, వధ, మాంస విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు కోరారు. ఈ మేరకు బడంగ్‌పేట్ సర్కిల్ బిజెపి నాయకులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని మల్లాపూర్ గ్రామ పరిధిలో అక్రమంగా రాత్రి వేళల్లో ట్రక్కుల్లో తరలించి తెచ్చిన గోవులను స్లాటర్ హౌస్‌లలో వధించి పెద్ద ఎత్తున వాటి మాంసాన్ని నగర ప్రాంతాలకు తరలించి బహిరంగంగా విక్రయిస్తున్నారని తెలిపారు. అయితే గోవులను వధించి మాంసాన్ని వేరు చేసే ప్రక్రియలో సుల్తాన్‌పూర్ తదితర ప్రాంతాల్లో తీవ్రమైన దుర్వాసన వెలువడుతుండడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చట్టవ్యతిరేకంగా జరిగే గోవధను నిరోధించాలనీ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలకు దిగుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొంతం ప్రకాశ్‌రెడ్డి, రామాచారి, మంగపతినాయక్, ఎ.యాదిరెడ్డి, క్యారగారి అరవింద్, కిరణ్, రాజ్‌కుమార్, సుధాకర్, చైతన్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సంబురాలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో జానపద కళా ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం.

**ఉప్పల్, జనవరి 14 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామం బుధవారం నుంచి సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గంగిరెద్దుల విన్యాసా లు, హరిదాసుల కీర్తనలు, బుడబుక్కల, జంగమదేవరుల,ఎరుకలసాని, పిట్ట లదొర తదితర జానపద కళారూపాలు శిల్పారామంలో కొలు వుతీరాయి. సందర్శకులు కళారూపాలను ఆదరిస్తున్నారు. బుధవారం భోగి పండుగ పురస్కరించుకొని చిన్న పిల్లలం దరికీ భోగిపళ్లు ఉత్సవం నిర్వహించారు..వరంగల్ నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య కళాకారులు హిమన్షి కాట్రగడ్డ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో స్వాగతం కృష్ణ, అలరులు కురియగా, మీనాక్షి కళ్యాణం, రామాయణ శబ్దం, తరంగం, తిల్లాన అంశాలను కళాకారులు సంజన, యజ్ఞశ్రీ, త్రిపుర, హాస్విక, శ్రీనిధి, ఆరాధ్య, సత్యకృషి, హర్షిత, గాయత్రీ తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

## సాయిబాబా పీఠంలో భోగి వేడుకలు



సాయిబాబాకు భోగిపళ్లు పోస్తున్న పీఠాధిపతి గోపాలకృష్ణానంద స్వామీజీ

**సరూర్‌నగర్, జనవరి 14 ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని ప్రశాంతిహిల్స్ డివిజన్ పరిధి కిందకు వచ్చే ప్రశాంతిహిల్స్ కాలనీలోనున్న శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో బుధవారం భోగి పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన దత్త సిద్ధాంత ఆదికర్త, సాయిబాబా పీఠాధిపతి పూజ్యశ్రీ గోపాల కృష్ణానంద స్వామీజీ బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భోగి సాంప్రదాయం ప్రకారం పీఠం మాతాజీ విజయశ్రీతో కలిసి బాబా విగ్రహంపై రేగి పండ్లు (భోగి పండ్లు) పోశారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి సుధాకర్, సరస్వతి, జయలక్ష్మి, సుందర లక్ష్మి, పలువురు సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఐలయ్య



**తుర్కయంజాల్ జనవరి 14,ప్రభాతవార్త** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుర్కయంజాల్ సర్కిల్ మాజీ కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య పేర్కొన్నారు. బుధవారం తుర్కయంజాల్ సర్కిల్ కమ్మగూడ పరిధిలోని చెందిన లబ్దిదారులకు రూ. 20.000 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఐలయ్య బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్దిదారులకు అందజేశామన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు గతంలో కార్పొరేట్ వైద్యం అందని ద్రాక్షగా ఉండేదని సిఎం రేవంత్ రెడ్డి సిఎం సహాయనిధి ద్వారా ప్రస్తుతం ఏ ఆసుపత్రిలోనైనా వైద్యం చేయిం చుకునే సదావకాశం లభించిందన్నారు. ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరువచేసేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు గౌడ్, నక్క శేఖర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ సబితమ్మకు సత్కారం



సబితఇంద్రారెడ్డిని సన్మానిస్తున్న పటేల్‌సునీతరెడ్డి

**ఎల్బీనగర్, జనవరి 14,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ శాసన సభ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్‌గా ఎంపికైన సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పటోళ్ల సబిత ఇంద్రారెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్‌సునీతరెడ్డి సత్కరించారు. ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ఓ కార్యక్రమంలో సబితఇంద్రారెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన పటేల్ సునీతరెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రిగా ఎమ్మెల్యేగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సబితాఇంద్రారెడ్డి నిరంతరం పనిచేస్తారని తెలిపారు. శాసనసభలో ప్రజాసమస్యలపై సబితమ్మ గళం విప్పి ప్రభుత్వాన్ని నిరధిస్తారని అన్నారు. నిబద్ధతతో పనిచేసే సబిత ఇంద్రారెడ్డి నాయకత్వంలో తాము పార్టీలో పని చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రవికుమార్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు

**వనస్థలిపురం. జనవరి.14 ప్రభాతవార్త** సంక్రాంతి పండుగ సందర్భంగా కీ"శే"చింతల నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అతని కుమారుడు వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమం. పండగల నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నైపుణ్యంతో ఆకట్టుకునే విధంగా ముగ్గులను తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్ మాట్లాడుతూ మన ఆచార సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలన్నారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులు అందించారు. పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు ప్రోత్సాహక బహుమలను అందించారు.ఈ కార్యక్రమంలో .శ్రీలత, శోభమ్మ కాలనీ మహిళలు,..గుంటి జంగయ్య నగర్ కాలనీ బస్తీ వాసులు బి ఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు..

## చిలుకానగర్ డివిజన్‌లో ఘనంగా ముగ్గుల పోటీలు



చిలుకానగర్‌లో ఘనంగా ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

**ఉప్పల్, జనవరి 14 ప్రభాతవార్త :** మహిళలతో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు ఎంతో దోహదపడుతాయని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చిలుకానగర్ డివిజన్ కళ్యాణపురి, ఇందిరానగర్‌లో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆమె తిలకించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మహిళలను చైతన్యపరిచేందుకు ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సాంప్రదాయ కలలకు ప్రోత్సాహం అందిస్తాయని, మహిళలకు వేదిక కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు వేసిన రంగురంగు రంగవల్లులు ఎంతో ఆకట్టున్నాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్, ఎం.శీనివాస్ యాదవ్, మల్లికార్జున్, బాలకృష్ణ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రఫీ, సంజీవ శ్యామ్, బాలు, శ్రీకాంత్, బాలయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో బహిరంగ సభ విజయవంతం చేయాలి

**ఎల్.బి.నగర్, జనవరి 14 ప్రభాతవార్త:** ఈనెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహిస్తున్న సిపిఐ వందేళ్ళ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్రచారిలు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాగోల్‌లోని ఎస్.ఎ.డాంగే భవన్‌లో సిపిఐ ప్రజాసంఘాల నాయకులు బొడ్డుపల్లి కృష్ణ, రాయబండి పాండురంగచారి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో ఎల్బీనగర్ పరిధిలోని సీనియర్ కమ్యూనిస్టు నాయకుల పోరాటాలు, త్యాగాలను గుర్తిస్తూ సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి ప్రజా సమస్యలపై, పేద ప్రజల హక్కులకై పోరాటాలు చేసిందన్నారు. ఈ పోరాటంలో అనేకమంది త్యాగాలతో అమరులయ్యారని గుర్తు చేశారు. ఖమ్మంలో జరిగే సభకు ఈ ప్రాంతం నుండి వేలాదిమందిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో రజక వృత్తిదారుల సంఘం నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ, బోయపల్లి రాములుగౌడ్, నర్సిరెడ్డి, చుక్కయ్య, ఆదినారాయణ, గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మగాని నాగభూషణం, శాంతి సంఘం నాయకులు రవికిషోర్, బషీర్, శ్రీధరరెడ్డ్ పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఉచిత విద్యుత్ అందించాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విడుదల చేసిన గృహజ్యోతి లేఖలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి అందజేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

**ఉప్పల్, జనవరి 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు విడుదల చేసిన గృహజ్యోతి పథకం లేఖలను బుధవారం విద్యుత్ శాఖ అధికారులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ రంగంలో తీసుకున్న సంస్కరణలు, 24/7 నిరంతర విద్యుత్ సరఫరా, 1912 కాల్ సెంటర్ సేవల విస్తరణ, హై కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి చర్యలు ప్రజలకు మరింత మేలు చేకూర్చనున్నాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యుత్ సదుపాయాలను బలోపేతం చేయడం ద్వారా పరిశ్రమలు, వ్యవసాయం, గృహ వినియోగదారులకు లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ శాఖ ఎస్ఇ వెంకన్న, డిఇ సుబ్బారావు, ఎడిఇ రవీందర్ పాల్గొన్నారు.

## ఘనంగా భోగి పండుగ వేడుకలు



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 14 ప్రభాతవార్త:** భోగి పండుగ సందర్భంగా గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వివేకానంద బస్‌స్టాప్ వద్ద నిర్వహించిన భోగి మంటల కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరు కాగా ఆయనను భవాని ప్రవీణ్‌కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ బోగి మంటలు మీ జీవితంలోని అశాంతిని దగ్దం చేసి, భోగభాగ్యాలతో నింపాలని, సంక్రాంతి సరికొత్త వెలుగులను ఇవ్వాలని, కనుమ కమనియ్యమైన ఆనందాలను కలుగచేయాలన్నారు. అనంతరం చిన్నారులకు భోగి పండ్లు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజం గోవర్ధన్, రమేష్, శ్రీశైలంయాదవ్, రవిచారి, యదా శంకర్, ప్రదీప్, నర్సింహారావు, విజయలక్ష్మి, వీక్కీ, సుధీర్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదా రంగనాధస్వాముల కళ్యాణోత్సవం



శ్రీ గోదా రంగనాధస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీవాణి, కోట్ల నరసింహారెడ్డి, ఈవో విజయభారతి తదితరులు

**రామంతాపూర్, జనవరి 14 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ గోదా రంగనాధస్వాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, ఈవో విజయభారతి, శంకర్, ప్రధాన అర్చకులు తిరుపతాచార్య, అర్చకులు శేషాచార్య, సీతారామ ఆచార్య తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ముత్యాల తలంబ్రాలతో రమణీయంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు తిరుపతాచార్య మాట్లాడుతూ సాక్షాత్తు విష్ణుమూర్తి రూపమైన సత్యదేవుడికి చేసే కల్యాణమని, ఈ కల్యాణంలో పాల్గొనే భక్తులకు అన్ని శుభాలే కలిగుతాయని, ఇంట్లో సుఖశాంతులు కలుగుతాయన్నారు. ప్రతి ఏటా గోదా రంగనాధ స్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎండి.రఫీక్, భాస్కర్, మంది భక్తులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి చేయూత



అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి చేయూత అందిస్తున్న బిజెపి నేత వల్లపు జగన్ యాదవ్, వంగాల సంతోష్ గుప్తా తదితరులు

**రామంతాపూర్, జనవరి 14 ప్రభాతవార్త :** రామంతాపూర్ ఆనంద్‌నగర్‌లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి తీవ్రంగా నష్టపోయిన కుటుంబానికి బిజెపి నేతలు చేయూత అందించారు. ఈ మేరకు బిజెపి సీనియర్ నేత వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు ఆనంద్‌నగర్‌లోని బాలకృష్ణ కుటుంబానికి బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలకృష్ణ శబరిమల వెళ్లడంతో ఇంట్లో ఆయన భార్య ఉందని, ప్రమాదవశాత్తు దీపం అంటుకుని రూ.లక్షన్నర నగదు, ఇతర వస్తువులు కాలిపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి వారికి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, బిజెపి సీనియర్ నేతలు ఆది సత్యనారాయణ, నాసు సతీష్, బొడ్డుపల్లి ముత్యం, వేముల వెంకట్ రెడ్డి, ఉపేందర్ యాదవ్, బొడ్డుపల్లి ఆనంద్, రజనీ కాంత్, సాయినాదిజ్ తదితరులు పాల్గొన్నారు.